క్లుప్తంగా

వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

సీఎస్‌పురం(పామూరు): చదువుల్లో వెనుకబడిన విద్యార్థులను మెరిట్ విద్యార్థులుగా తీర్చిదిద్దేందుకు పాఠశాల హెచ్‌యంలు, ఉపాధ్యాయులు వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని విద్యాశాఖాదికారి జగన్నాథం ప్రసాదరావు అన్నారు. మండలంలోని అరివేముల, ముండ్లపాడు ఎంపీపీస్ పాఠశాలలను బుధవారం ఆయన ఆకస్మిక తనిఖీచేశారు. రికార్డులను పరిశీలించి రికార్డుల నిర్వహణపై హెచ్‌యంలకు పలుసూచనలు చేశారు.

2వేల హెక్టార్లలో పంట నష్టం

కనిగిరి రూరల్: కనిగిరి వ్యవసాయ సబ్ డివిజన్‌లోని ఆరు మండలాల్లో సుమారు 2వేల హెక్టార్లలో వివిధ రకాల పంటలకు నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా నివేదించినట్లు ఏడీఏ ఈ వెంకట రమణ తెలిపారు. వరి సుమారు 300 హెక్టార్లలో, మిరప 190 హెక్టార్లలో, పొగాకు 140 హెక్టార్లు, బొబ్బర్లు 220 హెక్టార్లు, మినుములు 785 హెక్టార్లు, వేరుశనగ 40 హెక్టార్లు, మిగతా పంటలకు అరకొరగా నష్టం జరిగే అవకాశం ఉన్నట్లు ప్రాథమిక అంచనగా ఏడీఏ పేర్కొన్నారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి

హనుమంతునిపాడు: కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ కె.లలిత అన్నారు. మండలంలోని వాలిచర్ల, పెద్దగొల్లపల్లి గ్రామాల్లో వికసిత భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎంపీడీఓ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పీఎం కిషాన్, ప్రధానమంత్రి అవాస్ యోజన, స్వచ్ఛభారత్ మిషన్, జలజీవన్ మిషన్, సాయిల్ హెల్త్ కార్డులు, కిషాన్ క్రెడిట్ కార్డులు, ఉజ్వల యోజన, స్కిల్ ఇండియా మిషన్, మిషన్ ఇంద్ర ధనుష్, పీఎం జన్‌ధన యోజన పథకాలపై అవగాహన కల్పించారు. ఏఓ క్రిష్ణారావు,ఏఈఓ శ్రీకాంత్, సర్పంచ్‌లు మరియబాబు, నక్క అరుణ పాల్గొన్నారు.

200 పశువులకు టీకాలు



పాడి రైతులకు మందులు పంపిణీ చేస్తున్న జేడీ బేబీరాణి

సింగరాయకొండ(జరుగుమల్లి): మండల పరిధిలోని కలికివాయి, ఊళ్లపాలెం, పల్లెపాలెం గ్రామాల్లో బుధవారం తుఫాన్ సహాయక పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో మొత్తం 200 పశువులకు పశు సంవర్థక శాఖ జేడీ డాక్టర్ బేబీరాణి గొంతు వాపు నివారణ టీకాలు వేశారు. పాడి రైతులకు సబ్సిడీపై గడ్డి విత్తనాలు, మందులు పంపిణీ చేశారు. పశువులకు అంటువ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో పశువైద్యాధికారులు హజరత్, చంద్రశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.


పొందూరులో సంక్షేమానికి రూ.24 కోట్లు



పొందూరులో సంక్షేమ పట్టికను ఆవిష్కరిస్తున్న ఈఓఆర్డీ జగదీష్‌బాబు

టంగుటూరు: మండలంలోని పొందూరు సచివాలయంలో బుధవారం సాయంత్రం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ పరిధిలో ప్రజలకు గత నాలుగున్నరేళ్లుగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా రూ.24 కోట్లు అందించినట్లు అధికారులు పేర్కొన్నారు. సంక్షేమ లబ్ధి పట్టికను అధికారులు, వైఎస్సార్ సీపీ జెండాను పార్టీ నేతలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ నర్రా జగదీష్‌బాబు, పంచాయతీ కార్యదర్శి పద్మ, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఏలూరి వంశీ, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

కౌలు కార్డులపై ఆర్డీవో విచారణ



రైతులను విచారిస్తున్న ఆర్డీఓ జాన్ ఇర్విన్

పొన్నలూరు: మండలంలోని చెరుకూరు రెవెన్యూ పరిధిలో కౌలు రైతులకు మంజూరు చేసిన గుర్తింపు కార్డులపై కనిగిరి ఆర్డీవో పి.జాన్ ఇర్విన్ బుధవారం విచారణ చేపట్టారు. కౌలు కార్డుల మంజూరులో అవకతవకలు జరిగినట్లు కొందరు ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామ సభ ఏర్పాటు చేసి బహిరంగంగా రైతుల నుంచి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ 2022–23 సంవత్సరానికి సంబంధించి చెరుకూరు రెవెన్యూ పరిధిలో కౌలు రైతులకు 171 గుర్తింపు కార్డులు మంజూరు చేశారన్నారు. అయితే కౌలు కార్డుల మంజూరులో అక్రమాలు జరిగినట్లు ఫిర్యాదులు వచ్చాయన్నారు. కార్డు కలిగిన ప్రతి రైతును విచారించామని, విచారణ నివేదికను కలెక్టర్‌కు అందజేస్తామన్నారు. తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, ఏడీఏ నిర్మలకుమారి, ఏఓ పూర్ణచంద్రరావు, ఆర్ఐ రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి

కనిగిరి రూరల్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతిని కనిగిరిలో ఘనంగా నిర్వహించారు. వివిధ పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో స్థానిక ఒంగోలు బస్టాండ్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్, ఆర్ మాణిక్యరావు, పార్టీ వైద్య విభాగం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పెరుగు మురళీ కృష్ణా, సీహెచ్ కిషోర్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎస్ రంగనాయకులరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఎంపీపీ ప్రకాశంలు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలకనుగుణంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని కొనియడారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఎనలేని కృషి చేశారన్నారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు జి.రవికుమార్, కోఆప్షన్ సభ్యుడు జి.అబ్రహం లింకన్, కౌన్సిలర్లు శ్రీ రాం సతీష్, దేవరాజ్, వేల్పుల వెంకటేశ్వర్లు, దాసరి మురళీ, పి.అరుణోధర్, చింతం శ్రీను, బొట్టు శ్రీను, సిరుప వెంకట గోవర్ధన్‌రెడ్డి, పార్టీ పట్టణ, మండల యూత్ అధ్యక్షుడు డాక్టర్ రసూల్, మాలీ యాదవ్, బీసీ నాయకులు జైపాల్, జానీ, మన్సూర్, జీవరత్నం, సమద్, సుల్తాన్, మల్లయ్య, మున్నా, బాదుల్లా పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న చైర్మన్ గఫార్, ఎంపీపీ ప్రకాశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ శ్రీనివాసులు

పామూరు: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయసాధనకు యువత కృషి చేయాలని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, ప్రజాసంఘాల నాయకులు జొన్నలగడ్డ గోవిందయ్య అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కోఆప్షన్ సభ్యుడు నాయబ్‌రసూల్, పార్టీ పట్టణ అధ్యక్షుడు చాంద్‌బాషా, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, చెనికల శ్రీను, శ్రీరాం శ్రీను, ప్రేమ్, షేక్.నాయబ్‌రసూల్, పోతల రమేష్, సూరిపోగు మాల్యాద్రి, చింతం బాలిరెడ్డి, ఎలికా అచ్చయ్య, పోలు బాల గురవారెడ్డి పాల్గొన్నారు.



పొన్నలూరులో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధికారులు

పీసీపల్లి: రాజ్యంగ నిర్మాత అంబేడ్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విద్యాశాఖాధికారి ఆర్ శ్రీనివాసులు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అంబేడ్కర్ వర్ధంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఈఓ పాల్గొని మాట్లాడారు. ఏఈఆర్‌పి నాగేశ్వరరావు, హరిబాబు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ బి.సుజాత, డి. సుబ్బరాయుడు, కె.గురవారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

అంబేడ్కర్ చూపిన బాటలో నడుద్దాం

పొన్నలూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. భారతదేశ అభ్యున్నతికి నూతన మార్గాన్ని చూపించిన మహోన్నత వ్యక్తి అంబేడ్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, ఎంపీడీఓ కల్పన, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, ఏపీఎం సురేష్, ఏపీఓ మాచర్ల, అడ్వకేట్ దారా మాధవరావు తదితరులు పాల్గొన్నారు.



టంగుటూరులో అంబేడ్కర్ చిత్రపటానికి నివాలర్పిస్తున్న చింతపల్లి హరిబాబు, రాఘవరెడ్డి

టంగుటూరు: అంబేడ్కర్ చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని, అదే ఆయనకు ఘనమైన నివాళి అని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు పేర్కొన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు మల్లవరపు రాఘవరెడ్డి అధ్యక్షతన స్థానిక పార్టీ కార్యాలయంలో అంబేడ్కర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కొండపి ఏఎంసీ డైరెక్టర్లు కొమ్ము సురేంద్ర, టంగుటూరి రామకృష్ణ కొమ్ము కోటేశ్వరరావు, దుగ్గిరాల పేర్రాజు, కొమ్ము అనీలు, ఉప్పలపాటి సత్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

సింగరాయకొండ(జరుగుమల్లి): సింగరాయకొండ రెవెన్యూ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి తహసీల్దార్ సీహెచ్ ఉష నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, వీఆర్‌ఓలు పాల్గొన్నారు.



సింగరాయకొండలో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న తహసీల్దార్ ఉష



కొండపిలో నివాళులర్పిస్తున్న ఎంఈఓ-2 రామారావు



పామూరులో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నేతలు

కొండపి(జరుగుమల్లి): కొండపి శాఖా గ్రంథాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఎంఈఓ–2 పి.రామారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రంథపాలకుడు బి. కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు సీహెచ్ ఆంజనేయులు, డి.విరాట్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

కులగణన నూరుశాతం పూర్తి చేయాలి

● ఆర్డీఓ జాన్ ఇర్వి

కనిగిరి రూరల్: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేను సమగ్ర ప్రణాళికతో నూరుశాతం పూర్తి చేయాలని ఆర్డీఓ పాలపర్తి జాన్ ఇర్వి అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్, సచివాలయ అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ పి.జాన్ ఇర్వి మాట్లాడుతూ అధికారుల పర్యవేక్షణలో వలంటీర్లు తమ పరిధిలోని 50 గృహాలను సందర్శించి పూర్తి స్థాయి నివేదికలను కుల గణన యాప్‌లో నమోదు చేయాలన్నారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో జరిగే కుల గణనకు ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజలు, అధికారులకు సహకరించాలన్నారు. తహసీల్దార్ లక్ష్మీనారాయణ, కమిషనర్ డీవీఎస్ నారాయణరావు, డీఏఓ బసిరెడ్డి జయవర్ధన్, ఆర్ఐ రమేష్, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, ఆర్ మాణిక్యరావు, కౌన్సిలర్ దేవరాజ్, మున్సిపల్, సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

ఒకే మొబైల్ ద్వారా సర్వే చేయాలి

కుల గణన సర్వేను ఒకే మొబైల్ ద్వార పూర్తి చేయాలని ఆర్డీఓ పి.జాన్ ఇర్వి, డీఎల్‌డీఓ బీవీఎస్ సాయికుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కులగణదపై అధికారులతో సమావేశం నిర్వహించారు. డీఎల్‌డీఓ మాట్లాడుతూ సర్వే చేసే సమయంలో ఫొటోలు, వీడియోలు తీస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి మాట్లాడుతూ కుల గణకు వచ్చే అధికారులకు, సిబ్బందికి గ్రామాల్లోని ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎంపీడీఓ జేవీబీ మల్లికార్జునరావు, వైస్ ఎంపీపీ ఎల్ తిరుపతిరెడ్డి, ఆర్ఐ రమేష్, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): కుల గణనను పక్కాగా, పూర్తి పారదర్శకంగా చేయాలని ఎంపీడీఓ సీహెచ్.రామచంద్రరావు, తహసీల్దార్ షేక్.నాగూర్‌మీరా అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో కులగణనపై అధికారులు, ప్రజాప్రతినిదులు, కులసంఘాల నాయకులతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కులగణనలో నూరుశాతం గృహాలను సందర్శించాలన్నారు. 1931 తరువాత ఆంధ్రప్రదేశ్‌లో మొదటిసారి జరుగుతున్న సమగ్ర కులగణను సర్వేను విజయవంతంగా పూర్తిచేయాలన్నారు.



కనిగిరిలో మాట్లాడుతున్న ఆర్డీఓ జాన్ ఇర్వి

సర్వేలో చిన్నపాటి పొరపాట్లకు సైతం తావివ్వకుండా బాధ్యతాయుతంగా సర్వేచేయాలన్నారు. ఈఓపీఆర్‌డీ కె.సుందరరామయ్య, పీఆర్ ఏఈఈ రామక్రిష్ణ, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: కుల గణనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎంపీడీఓ కె.లలిత అన్నారు. స్థానికమండల పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల నేతలు, మండలస్థాయి అధికారులు, వీఆర్‌ఓలు, కార్యదర్శులకు అవగాహన కల్పించారు. కులగణన నిష్పక్షపాతంగా నిర్వహించాలన్నారు. మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, తహసీల్దార్ పుల్లారావు, ఏఓ క్రిష్ణారావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు వేశపోగు గురుప్రసాదు, బీసీ సెల్ నాయకులు గంగరాజు, వీఆర్వోలు, కార్యదర్శులు, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పామూరు: కుల గణన అధికారులు పూర్తి బాధ్యతాయుతంగా, అప్రమత్తతో పారదర్శకంగా నిర్వహించాలని తహసీల్దార్ ఆవుల సురేష్, ఎంపీడీఓ శ్రీనివాసులు, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ హాలులో బుధవారం కుల గణనపై రౌండ్‌టేబుల్ సమావేశం ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు కులగణనను సవాల్‌గా తీసుకుని నిర్దేశిత సమయంలోగా పూర్తిచేయాలన్నారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ యేసురత్నం, కోఆప్షన్ నాయబ్‌రసూల్, ఎంఈఓ గరికపాటి కరుణకుమారి, ఈఓపీఆర్‌డీ కేఎల్ శ్రీనివాసరావు, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, గట్లా విజయబాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

పీసీపల్లి: కులగణనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎంపీడీఓ శ్రీనివాసులరెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ కులగణనకు స్పష్టమైన నివేదిక వచ్చేందుకు అన్ని పార్టీల వారు సహకరించాలని, ప్రతి ఒక్కరూ తమ వివరాలను ఇంటికి వచ్చే అధికారులకు తెలియజేయాలన్నారు. తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, బొర్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ వాకా వెంకటరెడ్డి

కులగణన సర్వేకు ప్రజలు సహకరించాలి

మర్రిపూడి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న కులగణన సర్వేకు ప్రజల సహకారం అవసరమని ఎంపీపీల సంఘ జిల్లా అధ్యక్షులు, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండలంలోని అన్ని సామాజికవర్గాల పెద్దలతో రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. తహసీల్దార్ హరిబాబు మాట్లాడుతూ.. మండలంలో ఈ నెల 9 నుంచి 18వ తేదీ వరకు కులగణన చేపడుతున్నట్లు తెలిపారు. వలస వెళ్లిన వారిని కులపెద్దల సహకారంతో గ్రామాలకు పిలిపించాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. సమావేశంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ సాంబశివరావు, ఏఓ ఎస్‌కే ఖాశింపీరా, అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పారదర్శకంగా కులగణన సర్వే

పొన్నలూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేయిస్తున్న కులగణన సర్వేను పారదర్శకంగా చేపట్టాలని తహసీల్దార్ శ్రావణ్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం కులగణన సర్వేపై ప్రజాప్రతినిధులు, నోడల్ అధికారులు, సచివాలయ సిబ్బందితో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 9 నుంచి 18 వరకు జరిగే కులగణన సర్వేను యానిమేటర్స్ ప్రణాళిక ప్రకారం చేపట్టాలన్నారు. వలంటీర్ సహాయంతో ప్రతి గృహాన్ని సందర్శించి పూర్తి వివవరాలు నమోదు చేయాలన్నారు. అలాగే ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను విజయవంతం చేయడానికి సచివాలయ సిబ్బంది కృషి చేయాలన్నారు. జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటల పరిశీలన



మిరప పైరును పరిశీలిస్తున్న ఉద్యాన అధికారి అంజలిబాయి



పొగాకు తోటలను పరిశీలిస్తున్న బోర్డు అధికారులు

కనిగిరి రూరల్: మిచాంగ్ తుఫాన్ ధాటికి నేల కూలిన పంటలను బుధవారం వివిధ శాఖల అధికారులు పరిశీలించారు. ఉద్యాన శాఖాధికారి ఎం అంజలిబాయి మండలంలోని చల్లగిరిగిల్లలో దెబ్బతిన్న మిరప తోటలను పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. ఉరక నివారణకు చేపట్టాల్సిన చర్యలను, నీటి నిల్వను సాధ్యమైనంత వరకు తొలగించాలని సూచనలు చేశారు. వాలిపోయిన, పడిపోయిన మొక్కలను మట్టి ఎగదోసి చక్కగా నిలబెట్టాలని సూచించారు. తడి ఆరిన వెంటనే 19: 19: 19: లేదా 13:0: 45 లేదా యూరియా వంటి పోషకాలను పంటలపై పిచికారీ చేయాలని తెలిపారు. వీఏఏ నజ్మా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: మిచాంగ్ తుఫాన్ వల్ల దెబ్బతిన్న పొగాకు తోటలను వేలం కేంద్ర నిర్వాహణాధికారి బి.కోటేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్ ఎస్‌వీకే ప్రసాద్‌లు బుధవారం పరిశీలించారు. కనిగిరి పరిధిలోని పునుగోడు, గార్లపేట, బొమ్మిరెడ్డిపల్లి, తాళ్లూరు, వెంకటేశ్వరపురం, గోగులపల్లి, పాలూరివారిపల్లి, గుడిపాడు తదితర గ్రామాల్లో పొగాకు పైర్లను పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. పొగాకులో నష్ట నివారణకు తక్షణం తీసుకోవాల్సిన చర్యలను గూర్చి వివరించారు. వర్షం ప్రభావంతో దెబ్బతిన్న బ్యారన్‌ల గూర్చి తక్షణ సమాచారం ఇవ్వాలని రైతులకు చెప్పారు.

హనుమంతునిపాడు: తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలను బుధవారం వ్యవసాయశాఖాధికారులు పరిశీలించారు. మిరప, మినుము, అలసంద, పొగాకు, వరి, తదితర పంటలు పరిశీలించారు. పొలంలో నీరు నిలిచి ఉంటే పంటలు ఉరకెత్తకుండా ఎటువంటి చర్యలు తీసుకోవాలో సూచనలిచ్చారు.



తిమ్మారెడ్డిపల్లిలో అలసంద పంటను పరిశీలిస్తున్న వీఏఏలు



పీసీపల్లిలో నీరు నిల్వ ఉన్న పొలాలను పరిశీలిస్తున్న అధికారులు


మినుము, అలసందకు సోకిన పల్లకు తెగులు, నివారణకు తీసుకోవాల్సిన నివారణ చర్యలపై రైతులకు సలహాలు సూచలించారు. ఆర్ సుప్రజ, ఆంధ్రా కాశయ్య, నవ్య, భారతి, రబ్బాని, కొండలు ఉన్నారు.

పీసీపల్లి: తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను వ్యవసాయాధికారులు పరిశీలించారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖాధికారులు మండల పరిధిలోని తలకొండపాడు, పీసీపల్లి ,పెదయిర్లపాడు, గుంటుపల్లి గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. హెచ్‌ఓ కుసుమ మాట్లాడుతూ వర్షానికి పడిపోయిన మొక్కలను నిలబెట్టి నిల్వ ఉన్న నీటిని తొలగించాలన్నారు.


రాష్ట్రంలో సంక్షేమ పాలన

కనిగిరి రూరల్: రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డినే మరలా సీఎం కావాలని జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి అన్నారు. మండలంలోని వంగపాడు సచివాలయం పరిధిలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో ప్రతి ఇంట్లో రూ.లక్ష నుంచి రూ.20 లక్షల వరకు లబ్ధి చేకూర్చినట్లు చెప్పారు. నవరత్నాల పథకాలతో ప్రతి ఇంట్లో సంక్షేమ కాంతులు విరజిల్లుతున్నాయన్నారు. కరోనా కష్ట కాలంలో సైతం నవరత్నాల పథకాలతో ప్రజలకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండగా నిలిచారన్నారు. సంక్షేమ లబ్ధిదారులంతా రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. తొలుత సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును, పార్టీ జెండాను ఆవిష్కరించారు. సర్పంచ్‌లు రావులపల్లి తిరుపతయ్య,పాశం కొండయ్య, నరాల వెంకటరెడ్డిల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీడీఓ జేవీబీ మల్లికార్జునరావు, ఈఓ ఆర్‌డీ ఓ అన్నమ్మ, పంచాయతీ కార్యదర్శి, పార్టీ రైతు అధ్యక్షుడు సిద్దారెడ్డి, మహేంద్రారెడ్డి, రమేష్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పామూరు: పేదల కుటుంబాల్లో ఆర్థిక భరోసా నింపేందుకే ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తోందని జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. మండలంలోని మోపాడు సచివాలయంలో బుధవారం ఈఓపీఆర్‌డీ కే.ఎల్.శ్రీనివాసరావు అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు పేదలకు అందాలంటే మళ్లీ సీఎంగా జగనే రావాలన్నారు. అనంతరం పథకాల లబ్ధి వివరాల ప్రదర్శన బోర్డ్‌ను ఆవిష్కరించారు. అనంతరం సర్వేబుక్‌లెట్‌లను పంపిణీసి గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. కో ఆప్షన్ నాయబ్‌రసూల్, గట్లా విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మోపాడులో డిస్‌ప్లే బోర్డులు ఆవిష్కరిస్తున్న నేతలు, అధికారులు



మాట్లాడుతున్న జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి

రెండు బైకులు ఢీ.. ఒకరికి తీవ్రగాయాలు

సింగరాయకొండ(మర్రిపూడి): రెండు మోటారుసైకిళ్లు ప్రమాదవశాత్తు ఢీ కొనడంతో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం సాయంత్రం మండల కేంద్రంలోని ట్రంక్ రోడ్‌పై శాంతి థియేటర్ వద్ద చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో స్థానిక బైరాగిమాన్యం వాసి నార్నె కోటేశ్వరరావు తలకు తీవ్ర గాయమైంది. క్షతగాత్రుడిని 108 వాహనంలో ఒంగోలు జీజీహెచ్‌కు తరలించారు. మరో మోటారుసైకిలిస్ట్ పరారయ్యాడని స్థానికులు తెలిపారు.


విద్యార్థులకు బుక్స్ పంపిణీ

పామూరు: స్థానిక ఎస్టీకాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఆంధ్రప్రదేశ్ కన్జ్యూమర్ రైట్ ప్రొటెక్షన్ ఫోరం జిల్లా కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ రషీద్ పాఠశాలలోని 70 మంది విద్యార్థులకు నోట్‌బుక్స్, కాపీరైటింగ్ బుక్స్ పంపిణీచేశారు. ఈసందర్భంగా పాఠశాల హెచ్‌యం ఎస్‌వీఎస్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పౌష్టికాహారాన్ని పంపిణీచేశారు. కార్యక్రమంలో పీఎంసీ చైర్మన్ జి.హైమావతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

ప్రభుత్వ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి

పీసీపల్లి: విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వ సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలని విద్యాశాఖాధికారులు జి.సంజీవి, ఆర్ శ్రీనివాసులు తెలిపారు. స్థానిక భవిత సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ దివ్యాంగుల కోసం ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు.ఏఐఈఆర్‌పీ నాగేశ్వరరావు, హరిబాబు, కేజీబీవీ స్పెషలాఫీసర్ బి సుజాత, డి.సుబ్బరాయుడు, గురవారెడ్డి పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రా విజయవంతం చేయాలి



కిట్లను పంపిణీ చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, డీఎల్‌డీఓ

కనిగిరి రూరల్: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో ఉత్సాహవంతులంతా పాల్గొనేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ సిబ్బందికి ఆడుదాం ఆంధ్ర క్రీడా కిట్లను బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీఎల్‌డీఓ బీవీఎస్ సాయి కుమార్, ఎంపీడీఓ జేవీబీ మల్లికార్జునరావు, ఎంఈఓ నారాయణరెడ్డి, ఈఓ ఆర్‌డీ అన్నమ్మ, ఏపీఎం జీవరత్నం, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యదర్శులు, సచివాలయ అధికారులు పాల్గొన్నారు. అనంతరం డీఎల్‌డీఓ బీవీఎస్ సాయికుమార్ మండలంలోని సచివాలయాలను సందర్శించారు.

హనుమంతునిపాడు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి సంబంధించి బుధవారం కిట్లు పంపిణీ చేశారు. మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, తహసీల్దార్ పుల్లారావు, పార్టీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, గ్రామసర్పంచ్ కత్తి రాజారావు, ఏఓ క్రిష్ణారావు, ఈఓఆర్డీ షేక్ షరీఫ్, సీనియర్ అసిస్టెంట్ మధు, కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.